క్లుప్తంగా

పేదలకు చీరల పంపిణీ



మహిళకు చీర అందజేస్తున్న సత్యనారాయణ

రాంబిల్లి: మామిడివాడ గ్రామంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు నెట్టెం సత్యనారాయణ బుధవారం 100 మంది పేద మహిళలకు చీరలు అందజేశారు. తన భార్య లక్ష్మి 4వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.అప్పలనర్స, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.సన్యాసిరావు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు బహుమతులు



అనకాపల్లి జట్టుకు నగదు బహుమతి అందిస్తున్న ఎస్‌ఐ ధీనబంధు

రాంబిల్లి: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని ఎస్‌ఐ ధీనబంధు అన్నారు. దిమిలిలో దల్లమాంబ జాతర సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల విజేత అనకాపల్లి జట్టుకు రూ.15వేలు నగదు, ద్వితీయ స్థానంలో నిలిచిన దిమిలి జట్టుకు రూ. 12వేలు నగదు, మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బంగారు చిలుకు, ఉప సర్పంచ్ నగిరెడ్డి మురళీకృష్ణ, వైస్ ఎంపీపీ కొట్యాపు లక్ష్మీవడ్డికాసులు, యలమంచిలి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బుదిరెడ్డి అప్పారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కరణం శ్రీహరి, గేదెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గౌరమ్మకు సారె సమర్పణ



తిమ్మరాజుపేటలో సారె ఊరేగిస్తున్న భక్తులు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో బుధవారం గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు నిర్వహించారు. గ్రామానికి చెందిన ముత్తయిదువలు వండిన పిండివంటలతో పాటు ఫలాలు, ఇతర సారె సామాగ్రిని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో తిమ్మరాజుపేట వీధుల్లో ఊరేగించి, అమ్మవారికి సమర్పించారు.

– హరిపాలెంలో : అచ్యుతాపురం హరిపాలెం గ్రామంలో గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు తరలి వెళ్లారు. గ్రామంలో విద్యుత్ అలంకరణ చేపట్టడంతో వెలుగులు విరజిమ్మాయి. బాణసంచా విన్యాసాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు మారిసెట్టి అప్పలనాయుడు, కాండ్రేగుల వెంకటసూరి అప్పారావు, కసిరెడ్డి పరదేశి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావు సేవలు చిరస్మరణీయం

రాంబిల్లి: బీసీటీ కేవీకే మాజీ చైర్మన్ బి.వి. శ్రీనివాసరావు అందించిన సేవలు చిరస్మరణీయని బీసీటీ కార్యదర్శి శ్రీరామ్మూర్తి అన్నారు. పంచదార్లలోని బీసీటీ స్కూల్ ఆవరణలో బుధవారం నిర్వహించిన శ్రీనివాసరావు సంతాప సభలో ఆయన మాట్లాడారు. పేదలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందించడం, కేవీకే ద్వారా రైతులకు మంచి సలహాలు, సూచనలు అందించేందుకు కృషి చేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో బీసీటీ కో–ఆర్డినేటర్ సీతారామరాజు, కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

35 మందికి కంటి ఆపరేషన్లు



కంటి ఆపరేషన్ చేయించుకున్న రోగులు

అచ్యుతాపురం(అనకాపల్లి): బ్రాండెక్స్‌లో కంటి పరీక్షలు చేయించుకుని శస్త్ర చికిత్సలకు సిఫారసు చేసిన వారికి విజయవంతంగా ఆపరేషన్లు నిర్వహించారు. గత ఆదివారం బ్రాండెక్స్‌లో నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. వారిలో 35 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. ఈ మేరకు వారిని విశాఖ తీసుకువెళ్లి, శస్త్ర చికిత్స పూర్తి చేసిన అనంతరం బ్రాండెక్స్‌కు, అనంతరం వారి ఇళ్లకు తరలించారు.

- కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- చక్కటి మైదానాలు, అదనపు తరగతి గదుల నిర్మాణం
- గవర్నమెంట్ స్కూళ్లలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య

సరికొత్తగా.. సర్కారు బడి

నాడు

ప్రభుత్వ పాఠశాలలు ఎలాంటి వసతులు లేకుండా ఉండేవి. విద్యార్థుల సంఖ్య కూడా దానికి తగ్గట్లే ఉండేది. పాఠ్య పుస్తకాలు బడులు తెరిచిన నెలల తర్వాత విద్యార్థులకు అందేవి. అదనపు తరగతి గదులు, డైనింగ్ రూమ్‌లు, మైదానం వంటి సదుపాయాలు ఉండేవే కాదు.

నేడు

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయి. పిల్లలు ఆడుకోవడానికి చక్కని మైదానాలు, ఆహ్లాదం అందించే పచ్చదనం, పాఠశాలల రక్షణకు ప్రహరీలు, అదనపు తరగతి గదులు, డైనింగ్ రూమ్‌లు.. ఇలా ఒక పాఠశాలకు కావలసిన ప్రాథమిక సౌకర్యాలు ఏమిటో గమనించి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను జగనన్న ప్రభుత్వం తీర్చి దిద్దింది.

పాయకరావుపేట : మండలంలో గల పాఠశాలలను 25 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పాఠశాలల అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. మండల విద్యా శాఖ ద్వితీయ అధికారి రమేష్ బాబు అందించిన వివరాల ప్రకారం మండలంలో గల 24 గ్రామాల్లో 57 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, 40 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, 5 మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 6,352 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా, ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదువు చదువుకోవాలన్న లక్ష్యంతో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో భాగంగా పాఠశాలలకు అదనపు తరగతుల నిర్మాణం, ప్రహరీలు, విద్యుత్ సౌకర్యం, ఫ్లోరింగ్‌కు టైల్స్ ఏర్పాటు, విద్యార్థులు కూర్చోవడానికి సౌకర్యవంతంగా బెంచీలు, టెబుల్స్ ఏర్పాటు, మరుగుదొడ్ల ఆధునీకీకరణ, తాగునీటి సరఫరా, భోజనాలు చేయడానికి తగిన వసతి, విద్యార్థులు వాహనాలు పెట్టుకోవడానికి షెడ్ల నిర్మాణం, ప్రహరీపై ఆకట్టుకునే రీతిలో వర్ణచిత్రాలు, గేట్లు, బోర్డుల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేపట్టారు. పెరిగిన వసతులతో గతంలో కన్నా ప్రస్తుతం పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయి. ఉపాధ్యాయులకు కూడా పాఠ్యాంశాల బోధనకు అవసరమైన సామగ్రి ఏర్పాటు చేశారు.

వసతుల కల్పన ఇలా...

మండలంలో పాఠశాలలు	: 57
మొదటి విడతలో అభివృద్ధి చేసిన పాఠశాలలు	: 26
వెచ్చించిన మొత్తం	: రూ.98 కోట్లు
రెండో విడతలో అభివృద్ధి చేసిన పాఠశాలలు	: 38
వెచ్చించిన మొత్తం	: రూ.17.54 కోట్లు



పాయకరావుపేట బాలికల ఉన్నత పాఠశాల





పాయకరావుపేట ప్రభుత్వ పాఠశాల



పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్‌వో ప్లాంట్

సదుపాయాలు పెరిగాయి..



పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణంతో పాటు తరగతి గదుల్లో బల్లలు, డెస్కులు ఏర్పాటు చేశారు. మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, మైదానం వంటి సదుపాయలు కొత్తగా ఏర్పాటు చేశారు. పాఠశాలను అందంగా తయారు చేశారు.

–జి.దుర్గాప్రసాద్, విద్యార్థి, 10వ తరగతి

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా..



ప్రభుత్వం నాడు –నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధి చేసింది. రెండు దఫాలుగా రూ.80.40 లక్షలు మంజూరయ్యాయి. అన్ని సదుపాయాలు కల్పించారు. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలను మించి ఉన్నాయి. పిల్లలు కూడా చదువుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు.

–గంధం పాండురంగ ప్రసాద్, పాఠశాల పేరెంట్ కమిటీ చైర్మన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల

అందరి సంక్షేమం కోసం జగనే కావాలి



బోడపాలెంలో మాట్లాడుతున్న పాయకరావుపేట ఎమ్మెల్యే బాబూరావు

- ఎమ్మెల్యేలు గొల్ల బాబూరావు, యు.వి. రమణమూర్తిరాజు
- పలుచోట్ల 'వై ఏపీ నీడ్స్ జగన్' నిర్వహణ

కోటవురట్ల: మహిళలకు ఆర్థిక ఆసరా, చిన్నారులకు బంగారు భవిత ఇస్తున్నందుకే మళ్లీ ఏపీకి జగనే సీఎం కావాలని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. బోడపాలెంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. తొలుత సంక్షేమ ఫ్లెక్సీ, మా నమ్మకం నువ్వే జగన్ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కోటవురట్ల మండలంలో రూ.12 కోట్లు ఖర్చు చేసి రహదారులు అభివృద్ధి చేశామన్నారు. జగన్ చేసిన మేలును గుర్తించుకుని రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అద్భుత విజయం అందించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్‌ఎస్ సీతారామరాజు, జెడ్పీటీసీ సిద్దాబత్తుల ఉమాదేవి, ఎంపీపీ శింగంపల్లి అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, సర్పంచ్ శింగంపల్లి ఎరుకునాయుడు పాల్గొన్నారు.

యలమంచిలి: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికీ శతశాతం అందాయని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు అన్నారు. యలమంచిలి మున్సిపాలిటీ ధర్మవరం సచివాలయం పరిధిలో బుధవారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. యలమంచిలి పట్టణం ధర్మవరంలో సుమారు రూ. 26కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, కొఠారు కొండబాబు, కర్రి శివ, మళ్ల కొండబాబు పాల్గొన్నారు.

కృష్ణాపురంలో..

కృష్ణాపురం గ్రామంలో ఎంపీపీ బోదెపు గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ సచివాలయ పరిధిలోని అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, సేనాపతి రాము, వర్రే నూకినాయుడు, గ్రామ



ధర్మవరంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు

స్తులు పాల్గొన్నారు.

ఈదటం గ్రామంలో..

పాయకరావుపేట : ఈదటం గ్రామంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు పాల్గొన్నారు. జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ సభ్యుడు లంక సూరిబాబు,సర్పంచ్‌లు పిర్ల వెంకటరమణ, కోడ కోటేశ్వర రావు, గెడ్డమూరి శ్రీనివాసరావు, పన్నీరు బాబ్జి, ఎంపీటీసీలు గణసాల పద్మావతి, నరేష్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి అన్నవరం, నాయకులు దేవవరపు వెంకటేశ్వరరావు,నీలాపు చిరంజీవిరెడ్డి, వెంకట్, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్‌ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

– నక్కపల్లి : రాష్ట్రానికి మళ్లీ జగనన్నే ఎందుకు సీఎం కావాలో ప్రజలకు వివరించాల్సిన ఆవశ్యకత అందరిపై ఉందని నక్కపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి అన్నారు. చందనాడలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకు లు ఎస్.గోవిందు, బాబూరావు, చిన అబ్బాయి, వెంకటేశ్వరరావు, నాగేష్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

– రాంబిల్లి: అభివృద్ధి, సంక్షేమం జగనన్నకే సాధ్యపడుతుందని ఎంపీపీ జి.శిరీష, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నం రాజు కిషోర్ అన్నారు. కట్టుబోలులో బుధవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతీ గ్రామాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసి, పేదల సంక్షేమం కోసం పథకాలు అమలు చేసిన జగనన్నకు అండగా నిలవాలన్నారు. వైఎస్సార్‌సీపీ పతాకాన్ని,



ఈదటం గ్రామంలో సంక్షేమ, అభివృద్ధి డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న చిక్కాల రామారావు



చూచుకొండలో సంక్షేమ పథకాల డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న బొడ్డేడ ప్రసాద్

సంక్షేమం, అభివృద్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు. మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు అగ్రహారపు బాబూరావు, పలువురు అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

– అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని బోడపల్లి సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ లాలం రాంబాబు, కో–ఆప్షన్ జెడ్పీ సభ్యుడు సర్మాల కుమార్, పార్టీ మండల నాయకులు దేశంశెట్టి శంకర్‌రావు, కోన బుజ్జి, వడిశెల శ్రీను, పిన్నమరాజు వాసు, గండిబోయిన వెంకట్, పైడి రాజు, లాలం శ్రీను, నాయుడు బాబు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

మునగపాక: ప్రజారంజక పాలన సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా చూచుకొండ సచివాలయ పరిధిలో ప్రభుత్వ పథకాల లబ్ధికి సంబంధించిన డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచ్ దొడ్డి సూరప్పారావు, ఎంపీటీసీ కాండ్రేగుల కిరణ్‌కుమార్, సచివాలయాల మండల కన్వీనర్ పాలిమేర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

– చెర్లోపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో అందిన సంక్షేమ పథకాలపై ప్రచారం చేశారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, వైస్ ఎంపీపీ బోజా లక్ష్మీ శ్రీనివాసరావు, సర్పంచ్ సత్యవతి, మాజీ సర్పంచ్ చిరంజీవి పాల్గొన్నారు.

జేవీపాలెంలో..

ఎస్.రాయవరం : జేవీపాలెంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం వైఎస్సార్‌సీపీ నాయకుడు సిగిరెడ్డి అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఎంపీడీవో రామచంద్రమూర్తి, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

పాయకరావుపేట : మాసాహేబుపేట గ్రామానికి చెందిన గెడ్డమూరి రామకృష్ణకు రూ. 2 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను ఉమ్మడి జిల్లాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు చిక్కాల రామారావు చేతుల మీదుగా అందించారు. రామకృష్ణ అనారోగ్యానికి గురై చికిత్స జరిగిన సందర్భంగా ఈ ఫండ్ మంజూరైంది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు లంక సూరిబాబు, సర్పంచ్ గెడ్డమూరి నీలవేణి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు కొంతం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం పంపిణీ



మృతుని భార్య బ్యాంకు ఖాతాకు బీమా నగదు జమ చేస్తున్న దృశ్యం

నక్కపల్లి: గతంలో పరవాడ ఫార్మాకంపెనీలో జరిగిన ప్రమాదంలో మరణించిన సాదిరెడ్డి రాజబాబు కుటుంబానికి మంజూరైన వైఎస్సార్ బీమా సాయాన్ని బుధవారం సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను పంపిణీ చేశారు. రాజబాబు ఫార్మా కంపెనీలో పని చేస్తూ కొద్ది నెలల క్రితం అగ్నిప్రమాదం సంభవించి దుర్మరణం పాలయ్యాడు. ప్రభుత్వం వైఎస్సార్ బీమా కింద రూ. 5 లక్షలు మంజూరు చేసింది. ఈ మొత్తాన్ని బుధవారం వెలుగు సిబ్బంది ద్వారా ఆన్‌లైన్‌లో మృతుడి భార్య బ్యాంకు ఖాతాకు జమ చేశారు.

నూకాలమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



నూకాలమ్మ ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే బాబూరావు

కోటవురట్ల: కె.వెంకటాపురంలో నూకాలమ్మతల్లి ఆలయ నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. వేద పండితుల మంత్రోచ్ఛరణతో ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, ఎంపీటీసీ కాళ్ల రత్నం పాల్గొన్నారు.

గంగాదేవిపేటలో నిలిచిపోయిన ట్రాఫిక్

మునగపాక : మండలంలోని గంగాదేవిపేట రోడ్డులో బుధవారం ట్రాఫిక్ నిలిచిపోయింది. అచ్యుతాపురం నుంచి అనకాపల్లి వైపునకు వెళ్తున్న భారీ వాహనం సాంకేతిక సమస్య కారణంగా రోడ్డుపై నిలిచిపోవడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. కొంత మంది స్పందించి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడంతో సమస్య పరిష్కారమైంది.

పాఠశాలకు చేరిన క్రీడా సామగ్రి



డీఎల్‌పురం పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేస్తున్న దృశ్యం

నక్కపల్లి: వచ్చే నెల ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వం క్రీడా సామగ్రి సరఫరా చేసింది. డిసెంబరు 15 నుంచి ఆడుదాం ఆంధ్ర పేరుతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా క్రీడా సంబరాన్ని నిర్వహిస్తోంది. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ పోటీలు ఫిబ్రవరి 3 వరకు దాదాపు 50 రోజుల పాటు కొనసాగుతాయి. విజేతలకు రూ.10 వేల నుంచి రూ. 5 లక్షల వరకు ప్రైజ్‌మనీ ప్రకటించింది. డీఎల్‌పురం పాఠశాలకు సరఫరా అయిన క్రీడా సామగ్రిని పేరెంట్స్ కమిటీ చైర్మన్ ప్రసాదుల శ్రీను ఉపాధ్యాయులకు అందజేశారు.

కొండకర్ల ఆవను పరిశీలించిన అధికారులు



కొండకర్ల ఆవ రెగ్యులేటరీ గేట్‌ను పరిశీలిస్తున్న జలవనరుల శాఖ అధికారులు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని కొండకర్ల ఆవ పరిసరాలను జలవనరుల శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. ఆవను అభివృద్ధి చేయాలని ఇటీవల పార్లమెంటులో స్థానిక ఎంపీ సత్యవతి చేసిన వినతి మేరకు పూర్తి వివరాలపై ప్రభుత్వాలు ఆదేశించిన నేపథ్యంలో జలవనరుల శాఖ అధికారులు రంగంలోకి దిగి, వివరాలు సేకరించారు. కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎస్‌ఈ సూర్యకుమార్, డీఈ స్వామి నాయుడు, ఏఈ లోకేష్, హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలపై దృష్టి సారించాలి

మునగపాక : ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతులను అందుబాటులోకి తీసుకురావాలని మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావు కోరారు. మునగపాక పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉపాధిహామీ పథకం ద్వారా చేపడుతున్న ఇంకుడు గుంతల తవ్వకాలను ఆయన బుధవారం పరిశీలించారు.

కొనసాగుతున్న అన్న సమారాధన

మునగపాక : మండలంలోని వెంకటాపురంలో శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో నిర్వహిస్తున్న అన్న సమారాధన నిర్విరామంగా కొనసాగుతోంది. కార్తీకమాసం 30 రోజుల పాటు భక్తులకు అన్న సమారాధనకు గ్రామకమిటీ శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం

కోటవురట్ల : చినబొడ్డేపల్లిలో డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం సర్పంచ్ పైల శివరామ్ ప్రారంభించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 లక్షల నిధులు వెచ్చించి ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీ నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇరుముడులతో పుణ్యక్షేత్రాలకు..

మునగపాక : మునగపాక సాంబశివుని పీఠంలో మాలలు ధరించిన పలువురు శివ భక్తులు బుధవారం ఇరుముడులు ధరించారు. వారు చేపట్టిన దీక్ష పూర్తయిన సందర్భంగా గురుస్వామి మాడెం జోగారావు ఆధ్వర్యంలో ఇరుముడులు పట్టుకుని పవిత్ర పుణ్యక్షేత్రం ద్రాక్షారామానికి బయలుదేరారు. కార్యక్రమంలో పలువురు శివ స్వాములు పాల్గొన్నారు.

సీఎంకు కృతజ్ఞతలు



నక్కపల్లి : రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ (మాల) చైర్‌పర్సన్ పెదపాటి అమ్మాజీ అన్నారు. బుధవారం తాడేపల్లిలో సీఎం జగన్‌ను కలిసి సఫర్ యంత్రాలు అందుబాటులోకి తీసుకొచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపామన్నారు.